



చేస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటున్నాం.

▶▶ పరిశ్రమ నడపడంలో ఏవైనా ఇబ్బందులను ఎదుర్కొన్నారా?

▶▶ పరిశ్రమలో పనిచేసే ప్రతి ఒక్కరూ పూర్తిగా సహాయ సహకారాలు అందించడం వల్ల ఇబ్బందులు అంటూ ఏమీ లేవు. అయితే మార్కెటింగ్‌లో కొన్ని ఒడిదుడుకులు ఉన్నాయి. వాటిని తట్టుకుని ముందుకెళుతున్నాం.

▶▶ పరిశ్రమ పెట్టాలన్న ఆలోచన మీకెలా వచ్చింది?

▶▶ కోర్సు చేసిన తరువాత ఇతరులు డిజైన్ చేసిన ఆభరణాలను మార్కెటింగ్ చేసేదాన్ని, ఆ తరువాత శాస్త్రిగారు ఇచ్చిన ఆలోచనతో పరిశ్రమను స్థాపించాను. పరిశ్రమకు పెట్టుబడి కూడా ఆయనే సమకూర్చారు.

▶▶ మీకు స్ఫూర్తి ఎవరు?

▶▶ మా గురువుగారైన జాన్స్‌శ్యామ్యూల్. వీరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. శ్రీమతి జాన్స్ శ్యామ్యూల్ మీరా సహకారం కూడా నాకు ఎంతో స్ఫూర్తిదాయకం.

▶▶ పరిశ్రమ పెట్టిన సంవత్సరానికే ఇంత అభివృద్ధిని ఎలా సాధించగలిగారు?

▶▶ మనిషి జీవించడానికి ఆత్మవిశ్వాసం ఎంత ముఖ్యమో, వ్యాపారంలో ముందుకు వెళ్ళడానికి నిజాయితీ అంతే అవసరం. నగల తయారీలో మంచి నాణ్యమైన సామాగ్రిని ఉపయోగిస్తాం. ఇచ్చిన గ్యారంటీ ప్రకారం ఆభరణాలు తయారు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం.

ప్ర. ఒక మహిళగా వ్యక్తిగతంగా మీరు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నారా?

జ. పెద్ద ఇబ్బందులు ఏమీ లేవు. కొన్ని సందర్భాల్లో మాత్రం పిల్లలపట్ల ఎక్కువ సమయం కేటాయించలేకపోతాను. అలాంటప్పుడు కొంచెం ఇబ్బందిగా ఉంటుంది.

▶▶ పలు రాష్ట్రాలలో ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్లు మీకు ఎలా ఉపయోగపడుతున్నాయి?

▶▶ మా ప్రతిభాపాటవాలు ప్రదర్శించడానికి ఇలాంటి ఎగ్జిబిషన్‌లు ఎంతగానో తోడ్పడుతున్నాయి.

▶▶ మీ భవిష్య ప్రణాళిక ఏమిటి?

▶▶ మహిళలను ప్రోత్సహించి, వినూత్నరీతిలో డిజైన్స్ చేసి ప్రత్యేకతను చాటుకోవాలి.



ఆశాజ్యోత్స్న

**Q మీరు తయారు చేసిన ఆభరణాల ధరలు అందరికీ అందుబాటులో ఉంటాయా?**

తప్పకుండా, అన్ని తరగతులవారు ఆభరణాలు ధరించాలన్నదే నా లక్ష్యం. నగ 80 రూపాయల నుంచి వెయ్యిరూపాయల వరకు ఒకే డిజైన్ చేస్తాను. అయితే కొంచెం ఖరీదైనా, తక్కువైన ఆభరణాలకు గ్యారంటీ ఇవ్వలేం.